జనం కోసం.. అక్షర సమరం
# ఇదీ సంగతి
స్పెషల్ ఎడిషన్
Epaper.Edisangathi.com
సంపుటి: 3 - సంచిక: 306 | 1 జులై 2025 | మంగళవారం | 4 పేజీలు




# ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో హోరాహోరీ

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు హోరాహోరీగా మారాయి. ప్రచారం రాజకీయ రచ్చగా మారాయి. ఈ నెల6న ఎన్నికల పోలింగ్ జరగనున్నది నగరంలో ప్రధాన కుల సంఘాలకు దీటుగా పట్టణ వైశ్య సంఘం మారింది. ప్రతియేటా సంఘం ఎన్నికలు హెూరాహెూరీగానే సాగుతాయి. అయితే ఈసారి ఎన్నికల ప్రచారం రాజకీయ రచ్చగా మారింది. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా మారింది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఇద్దరు అభ్యర్థులు ధన్‌పాల్ శ్రీనివాస్, అరవపల్లి పురుషోత్తం పోటీ బోతున్నారు. ఈ ఎన్నికలు స్థానిక సంస్థ ఎన్నికలకు తగ్గదగ్గ ఉత్కంఠను కలిగిస్తున్నాయి. అరవపల్లి పురుషోత్తం ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించగా, తన గత అధ్యక్షతలో చేసిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ హామీల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వైశ్య కుటుంబాలకు ప్రత్యేక హెల్త్ కార్డు ప్రారంభిస్తానని, ప్రఖ్యాత హాస్పిటళ్లలో వైశ్యుల కోసం 10నుంచి20శాతం మెడికల్ బిల్లుల మినహాయింపు కల్పించనున్నట్లు తెలిపారు. వైశ్య కమ్యూనిటీ ట్రెజరీ ఏర్పాటుచేసి, తక్కువ వడ్డీకే రుణాలు అందించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు. ఇంతేకాకుండా, పట్టణ సంఘానికి చెందిన ఆస్తుల వివరాలు కూడా గమనించదగినవే. అర్వపల్లి పురుషోత్తం కల్యాణ మండపం , పూలన్ చౌరస్తా నుండి ఆర్ఆర్ చౌరస్తా వైపు వెళ్తున్నప్పుడు ప్రధాన రహదారి పైన సొంత స్మశాన వాటిక స్థలంలో ఉన్న కమర్షియల్ షెటర్స్ వైశ్య పట్టణ సంఘ సొంత బిల్డింగ్ వాటి కమర్షియల్ షెటర్స్ నుంచి నెలకు లక్షల రూపాయల ఆదాయం వస్తోంది. ఇవి అన్ని కలిసి సంఘ ఆర్థికంగా బలపడటానికి సహాయపడతున్నాయని పురుషోత్తం పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ధన్‌పాల్ శ్రీనివాస్ ఇంకా ప్రచారాన్ని ప్రారంభించనప్పటికీ, ఆయన కూడా దూకుడు ప్రదర్శించను న్నట్లు సమాచారం. ఆయన్ను అనుసరించే అనేక మంది సభ్యు లు ఇప్పటికే ప్రచారానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ ఎన్నికల తతంగం మొత్తంగా ఎమ్మెల్యే స్థాయి ఎన్నికలను తలపిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అభ్యర్థుల హామీలు, ప్రచార రీతులు, సంఘానికి ఉన్న ఆస్తుల వివరాల నేపథ్యంలో ఈసారి ఆర్యవైశ్య సంఘ ఎన్నికలు ఆయా పార్టీ ల్లో ఉన్న నేతలకు ప్రతిష్టాత్మకంగా మారాయి.

# టీయూ పీజీ హాస్టల్లో విద్యార్థుల ఆందోళన

(నిజామాబాద్, ఇదీ సంగతి)

తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ) పీజీ న్యూబాయ్స్ హాస్టల్లో ఆహారంలో పురుగు కనిపించడం విద్యార్థుల్లో ఆగ్రహాన్ని రేపింది. సోమవారం రాత్రి విందులో పురుగు రావడంతో విద్యార్థులు మంగళవారం హాస్టల్ ప్రాంగణంలో నిరసనకు దిగారు. చీఫ్ వార్డెన్, వార్డెన్ అక్కడికి చేరుకుని సమస్య పరిష్కరించడానికి ప్రయత్నించినప్పటికీ, తాము వీసీ రావేవరకు ఆందోళన విరమించబోమని విద్యార్థులు తేల్చిచెప్పారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హాస్టల్ ప్రాంగణం హెూరెత్తింది. విద్యార్థులు సౌకర్యాల లోపం, నిర్లక్ష్యపు పర్యవేక్షణపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

